
నర్సంపేట: పోచమ్మవీధిలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ రాయిడి కీర్తీ దుశ్యంత్‌రెడ్డి


నర్సంపేట: ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ దార్ల రమాదేవి, సారంగపాణి, బీఆర్ఎస్ నాయకులు


నర్సంపేట: మెయిన్ రోడ్డులో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ ప్రచారం


నర్సంపేట రూరల్ : కమ్మపల్లి సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

# ఊరూరా జోరు ప్రచారం

- ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిని గెలిపించాలి
- కొనసాగుతున్న బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమం, మ్యానిఫెస్టోను వివరిస్తున్న శ్రేణులు

*బీఆర్ఎస్ ప్రచారం ఊరూరా జోరందుకుంది. నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.*


నర్సంపేట: రాంనగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రజనీ కిషన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్ పద్మా రాజు ప్రచారం


నర్సంపేట: కమలాపురంలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ జుర్రు రాజు


ఖానాపురం: పెద్దమ్మగడ్డలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

నర్సంపేట, నవంబర్ 5: నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆదివారం నర్సంపేట పట్టణంలో ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, కాంగ్రెస్‌కు గతంలో చాలాసార్లు ఇచ్చినప్పటికీ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి గురించి పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేటలో ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. మరోసారి పెద్దిని గెలిస్తే రెట్టింపు స్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. కౌన్సిలర్లు జుర్రు రాజు, రాయిడి కీర్తీ దుశ్యంత్‌రెడ్డి, నాగిశెట్టి పద్మా ప్రసాద్, వేల్పుగొండ పద్మరాజు,దార్ల రమాదేవి, రాయరాకుల సారంగం, నాగెల్లి శివరాం పాల్గొన్నారు.

## ముగ్దుంపురం, కమ్మపల్లిలో..

నర్సంపేట రూరల్: బీఆర్ఎస్ శ్రేణులు ఆదివాం మండలంలోని లక్నెపల్లి, రామవరం, ముగ్దుంపురం, ద్వారకాపేట, మహేశ్వరం గ్రామాల్లో ప్రచారం చేశారు. సర్పంచ్‌లు గొడిశాల రాంబాబుగౌడ్, కొడారి రవన్న, పెండ్యాల జ్యోతి, మినుముల రాజు ఉన్నారు. ముగ్దుంపురంలో బీఆర్ఎస్ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, ఉప సర్పంచ్ ఇస్లావత్ రాజన్న, రాజు, రమేశ్, గొడిశాల అశోక్, జినుకల విజేందర్, జినుకల శంకర్, ఐలయ్య ఉన్నారు. కమ్మపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోసం కృషి చేయాలన్నారు. జడ్పీటీసీ కోమాండ్ల జయ, సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీ వల్లుబెల్లి విజయ-ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.


నర్సంపేట రూరల్ : ముగ్దుంపురంలో పెద్ది గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## పెద్దమ్మగడ్డలో..

ఖానాపురం: మండలంలోని పెద్దమ్మగడ్డలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆదివారం బొడ్రాయి వద్ద పూజలు చేసి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాకాలకు శాశ్వత జలవనరులు కల్పిస్తామని గతంలో ఎంతోమంది హామీలకే పరిమితం కాగా, ఎమ్మెల్యే పెద్ది పాకాలకు గోదావరి జలాలను తీసుకువచ్చారని తెలిపారు. మరోసారి ఎమ్మెల్యేగా పెద్దిని గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వల్లెపు శ్రీనివాస్, రవి, వడ్డే వెంకటేశ్, రాజు, శైలజ, దమయంతి, మేడిద కుమార్ పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: మండల ఎన్నికల ఇన్‌చార్జి, ఆర్‌బీఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం కొనసాగించారు. అమినాబాద్, కోనాపురం, పాపయ్యపేట, బోడమాణిక్యం తండాలో ఇన్‌చార్జిలు ప్రచారం చేశారు. ధర్మతండా, అమృతండాలో డీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, డాక్టర్ ఉదయ్‌సింగ్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పీటీసీ పత్తినాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, ముఖ్య నాయకులు బాల్నె వెంకన్న, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, క్లస్టర్ బాధ్యులు వీరారెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, యూత్ కన్వీనర్ కృష్ణచైతన్య రెడ్డి, రాంరెడ్డి, సర్పంచ్ కుండె మల్లయ్య, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, పార్టీ గ్రామ అధ్యక్షులు సాంబయ్య, కడారి సాయిలు పాల్గొన్నారు.


నర్సంపేట: గాంధీబొమ్మ ఏరియాలో..


నర్సంపేట రూరల్ : నర్సంపేట ద్వారకపేటలో కౌన్సిలర్ శ్రీదేవి


చెన్నారావుపేట: చెన్నారావుపేట మండల కేంద్రంలో..


చెన్నారావుపేట: సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

## నేడు ఖానాపురంలో పెద్ది ప్రచారం

ఖానాపురం, నవంబర్ 5: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మొదటి విడుత ప్రచారాన్ని సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించనున్నారు. రంగాపురంలో ఉదయం 7గంటలకు, కొత్తూరు 7.45 గంటలకు, రాగంపేట 8.30 గంటలకు, బాలుతండా 9.5 గంటలకు, ధర్మరావుపేట 9.45 గంటలకు, మర్నాగిబోడుతండా 10.30 గంటలకు, భద్రుతండా 11గంటలకు, కొడ్తిమాట్ తండాలో 11.45 గంటలకు, గొల్లగూడెంతండా 2గంటలకు, బోటిమీదితండా 2.30గంటలకు, నాజీతండా 3గంటలకు, వేపచెట్టుతండా 4గంటలకు, మంగళవారిపేట 5గంటలకు, బుధరావుపేట 6గంటలకు ప్రచారం నిర్వహించనున్నారు. అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలిరావాలని ఎంపీపీ ప్రకాశ్‌రావు కోరారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నర్సంపేట రూరల్/నెక్కొండ, నవంబర్ 5: బీఆర్ఎస్ పార్టీలోకి ఆదివారం భారీగా చేరికలు జరిగాయి. నర్సంపేట మండలం ముగ్దుంపురంలో పది మంది యువకులు చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, నాయకులు పెండ్యాల ప్రభాకర్, మల్లేశం, సదానందం, మండ కార్తీక్ ఉన్నారు. నెక్కొండ మండలం మండలం మహబూబ్‌నాయక్ తండా నుంచి 60 కుటుంబాలు, చిన్నకొర్పోలు నుంచి 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీపీ జాటోత్ రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాలోత్ రాములు, బానోత్ రాంచందర్, ధన్‌సింగ్, కాంతమ్మ, సురేశ్, రజిత, కిషన్, సుందర్, బాలు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మండల నాయకులు గుంటుక సోమయ్య, చిన్న కొర్పోలు సర్పంచ్ కర్ర వెంకట్‌రెడ్డి, తొగరు వెంకన్న, ఉప సర్పంచ్ చందా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, మహబూబ్‌నాయక్ తండా సర్పంచ్ మాలోత్ పూర్ణ పాల్గొన్నారు.


నెక్కొండ: కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కుటుంబాలతో ఎంపీపీ జాటోత్ రమేశ్, పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య

## బీఆర్ఎస్ మండల యూత్ ప్రచార కార్యదర్శిగా మంద అశోక్


మంద అశోక్

నర్సంపేట రూరల్, నవంబర్ 5: బీఆర్ఎస్ మండల యూత్ ప్రచార కార్యదర్శిగా లక్నెపల్లికి చెందిన మంద అశోక్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మచ్చిక రవితేజ తెలిపారు. ఆదివారం పార్టీ మండల కార్యాలయంలో నియామకపత్రాన్ని అందించారు. సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, పరాచికపు శ్యాంసుందర్, బారపాక భాస్కర్, సంతోష్, ఉల్లేరావు రాజు, దిలీప్ ఉన్నారు.